www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com   అక్షరనిజం నగరనిజం   తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 24 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 17,శుక్రవారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 24 | Rangareddy | Editor : Yela Purushotham | 17,Friday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# హైదరాబాద్ చేరుకున్న చెన్నై సూపర్ కింగ్స్

**శంషాబాద్ విమానాశ్రయంలో ధోనీని చూసేందుకు ఎగబడ్డ క్రికెట్ అభిమానులు**

**భారీ భద్రత మధ్యన క్రీడాకారులను హైదరాబాద్ కు తరలించిన పోలీసులు**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 16(నగరనిజం ప్రతినిధి):ఉప్పల్ వేదికగా జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ కోసం చెన్నై సూపర్ కింగ్స్ క్రికెట్ జట్టు హైదరాబాద్ చేరుకుంది. గురువారం సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న క్రీడాకారులను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. చాలా రోజుల తర్వాత ధోని హైదరాబాద్ కు రావడంతో ధోనీని చూసేందుకు, ఫోటోలు దిగేందుకు క్రీడాభిమానులు పోటీపడ్డారు. దీంతో శంషాబాద్ విమానాశ్రయంలో తోపులాట చోటుచేసుకుంది. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదికగా జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ కోసం గురువారం సాయంత్రం చెన్నై సూపర్ కింగ్స్ క్రికెట్ టీం హైదరాబాద్ చేరుకుంది. వీరితోపాటు భారత జట్టు మాజీ కెప్టెన్ ధోనీ సైతం కుటుంబ సమేతంగా హైదరాబాద్ చేరుకున్నారు. దీంతో శంషాబాద్ విమానాశ్రయంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బందితో పాటు ఔట్ పోస్ట్ పోలీసులు, జీఎంఆర్ రక్ష సిబ్బంది గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ధోనీ తోపాటు అభిమాన క్రీడాకారులను చూసేందుకు ఎయిర్ పోర్ట్ లో అభిమానులు ఎగబడ్డారు. తమ అభిమాన క్రీడాకారులను మొబైల్ ఫోన్లలో బంధించడానికి నువ్వా నేనా అంటూ పోటీపడ్డారు. దీంతో శంషాబాద్ విమానాశ్రయంలో తోపులాట చోటుచేసుకుంది. అభిమానులు భారీగా తరలి రావడంతో గట్టి భద్రత మధ్యన ప్రత్యేక బస్సుల్లో క్రీడాకారులను హైదరాబాద్ కు తరలించారు పోలీసులు.



# మహమ్మద్ జావేద్ మృతి పట్ల మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి



ఖమ్మం: (నగర నిజం బ్యూరో ) ఏప్రిల్ 16,ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ ఆ దుర్మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని మంత్రి కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్ అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని మంత్రి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# ఇ.పట్నం మండలంలో భూ సమస్యలు పరిష్కరించాలి

**సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 16 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మండలంలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు డిమాండ్ చేశారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన మండలస్థాయి అధికారుల సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కప్పపహాడ్ గ్రామంలో 98 ఎకరాల భూమిని పేదలకు పంచాలన్నారు. దండుమైలారం గ్రామంలోని హాఫీజ్ పుర సర్వే నెంబర్ 36లో 400 ఎకరాల భూమికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలన్నారు. ఉప్పరిగూడ సర్వే నెంబర్ 1146లో 138 ఎకరాల ప్రభుత్వ భూమిలో 120 మందికి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. అర్హులకు నూతన ఫించన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. పెండింగులో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు విడుదల చేయాలన్నారు. రామోజీ ఫిలింసిటీలో పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. దండు మైలారం గ్రామంలో 31 ఎకరాల భూమిని పేదలకు పంచాలన్నారు. గ్రామాల్లో డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాలని అధికారులను ఆయన కోరారు.

# నగరనిజం

# జిల్లా అనుబంధం

**నిర్ణీత గడువు లోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

# జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**కూసుమంచి లో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టాలి**

**ఏదులాపురం మున్సిపాలిటీ లో చేపట్టిని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, కూసుమంచి వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం,(నగర నిజం బ్యూరో) ఏప్రిల్ - 16:పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా నియమిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం పాలేరు నియోజకవర్గం పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రంలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 108 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలు, ప్రధాన భవన నిర్మాణాల పనుల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. పనులను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఉన్నత విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తయితే స్థానిక యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. అదే విధంగా కూసుమంచిలో నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి పూర్తి కావడంతో పరిసర ప్రాంతాల ప్రజలకు తక్షణ, మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు.అలాగే ప్రజలకు ఉపయోగపడే ఈ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయితే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని, అందుకుగాను సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకతతో, బాధ్యతతో పనులు నిర్వహించడం ద్వారా జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాశీకి బయలుదేరిన కల్వకుంట్ల కవిత

**ఏప్రిల్ 25న రాజకీయ పార్టీ ఏర్పాటు నేపథ్యంలో కాశీ యాత్రకు బయలుదేరిన కవిత**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 16(నగరనిజం ప్రతినిధి):తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాశీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. తండ్రి కేసీఆర్ తో పాటు బీఆర్ఎస్ పార్టీతో తెగ తెంపులు చేసుకున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.... ఈనెల 25న రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పవిత్ర పుణ్యక్షేత్రం కాశీ విశ్వనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడానికి గాను కల్వకుంట్ల కవిత గురువారంనాడు శంషాబాద్ విమానాశ్రయం నుండి కాశీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. 25న తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా రూపాంతరం చెందబోతున్న నేపథ్యంలో కవిత కాశీ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

# జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం

**పేదల ఇల్లు కూలగొట్టటమే కాంగ్రెస్ పతనానికి నాంది..**

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**ఈనెల 19న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి..**



ఖమ్మం: ( నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 16,పేమెంట్ కోటలో సీఎం అయిన రేవంత్ రెడ్డి నేను అందరినీ తొక్కుకుంటా వచ్చానని ప్రగల్భాలు పలుకుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి పనులను చూపెట్టాలని తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పు కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరంలో చేసిందని విమర్శించారు బుధవారం వైరాలోని స్థానిక కట్టా నరసింహారావు స్వగృహంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి శూన్యమని పేదలు కట్టుకున్న ఇళ్లను కూల్చి దోచుకోవడమే వారి పరమ విధిగా మారిందని ఎద్దేవా చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి చేసిన ప్రాజెక్టులు అభివృద్ధి పనులు వివరాలు తెలియజేయాలని అన్నారు ఖమ్మంలో వెలుగుమటలో భూదాన్ భూముల్లో ఇల్లు నిర్మించుకున్న 8 20 మందికి కేవలం 310 ఇల్లు మాత్రమే కేటాయించారని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అందరికీ ఇల్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు 33% మహిళా బిల్లు ప్రవేశపెడితే జిల్లాలో 15 నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తామని అన్నారు దేశంలో రాష్ట్రంలో త్వరలో పెను మార్పులు చోటుచేసుకుంటాయని పార్లమెంటు స్థానాలు అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయి వాటి కనుగుణంగా టిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా అడుగులు వేస్తుందని అన్నారు జిల్లాలో ముగ్గురు మంత్రులు స్వలాభం కోసం ధనార్జననే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడే ధోరణి పూర్తిగా వ్యతిరేకంగా ఉందని కోటి రూపాయలు ఖర్చుపెట్టి వేలకోట్ల రూపాయలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో నువ్వు తీసుకున్న మాట వాస్తవమా కాదా అని సూటిగా ప్రశ్నించారు సీతారామ ప్రాజెక్టు అంచనా పెంచి 19 వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచుకోవడానికి సిద్ధమైంది కాంగ్రెస్ ప్రభుత్వం అని దీనిని అడ్డుకునేందుకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామని అన్నారు ఈనెల 19న ఖమ్మంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి కార్యకర్త హాజరుకావాలని ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నారని సకాలంలో టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,ఖమ్మం బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు నాయకులు కట్టా కృష్ణార్జునరావ్ వనమా విశ్వేశ్వరరావు బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరావు,అప్పం సురేష్,కొణిజర్ల మండలం అధ్యక్షులు పోట్ల శ్రీనివాసరావు,వార్డు కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి,మాదినేని సునీత, దుర్గాప్రసాద్, దొంతబోయిన వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పానుగల్ మండల కేంద్రంలోని పీఎంశ్రీ పాన్‌గల్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం ప్రారంభం










కొల్లాపూర్ ఏప్రిల్ 16 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా బడిబాట కార్యక్రమంను పాఠశాల జిహెచ్ఎం నాగలీల మేడమ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓఆనంద్ గ్రామ సర్పంచ్ నాగలక్ష్మీ హాజరై బడిబాట కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం బడిబాట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పానుగల్ మరియు చుట్టుపక్కల గ్రామాలు, పాఠశాలలను పాఠశాల ఉపాధ్యాయులు సందర్శించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను మరియు విద్యార్థుల తల్లిదండ్రులను సూచించడం జరిగింది.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,సి ఆర్ పి,తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలి



హైద్రాబాద్ ఏప్రిల్ 16(నగరనిజం న్యూస్)తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లో ఆర్టిసన్లు, అవుట్‌సోర్సింగ్ మరియు పీస్ రేట్ గా పనిచేస్తూ రెగ్యులరైజేషన్ లేకుండా, ఉద్యోగ భద్రత లేకుండా, తక్కువ వేతనాలతో పనిచేస్తు విద్యుత్ ప్రసార వ్యవస్థను నిలకడగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తున్న దినసరి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెసు పార్టీ తెలంగాణ ప్రభుత్వాన్ని కైవసం చేసుకొన్న తరుణంలో విద్యుత్ సేవలందిస్తున్న సుమారు 19,000 మంది కార్మికులను రెగ్యులరైజ్ చేయడం సముచితమైన నిర్ణయం అవుతుందని, ఇట్టి సమస్యపై సంబంధిత అధికారులు చర్చలు ప్రారంభించ కుండా, ఎస్మాను అమలు చేయడం మానవత్వానికే గొడ్డలి పెట్టని, దరిమిలా ప్రమాద బీమా నిలిపి వేయడం, ఉద్యోగాల నుంచి తొలగింపు హెచ్చరికలు జారీ చేస్తామని బెదిరించడం ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తి విరుద్ధం. అందుకు గాను తెలంగాణా ముఖ్యమంత్రి సంబంధిత విషయమై వెంటనే జోక్యం చేసుకొవాలని మణికొండ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పిర్యాదు పత్రం అంద జేయడం జరిగినది, అందులోకార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలి కార్మికులతో తక్షణ చర్చలు ప్రారంభించాలిబలవంతపు చర్యలను ఉపసంహరించాలిసమస్యకు న్యాయమైన పరిష్కారం చూపాలికార్మికుల సమస్యలను సానుభూతితో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందనీ భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు హితవు పలికారు. సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, యాలల కిరణ్, భానుచందర్, సుమనళిని తది తరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ చీకటి కష్టాలకు చెక్, పాముల బెడద తొలగిందన్న స్థానికులు



మొయినాబాద్, ఏప్రిల్ 16(నగర నిజం):మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ 14వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న చీకటి కష్టాలు తొలగిపోయాయి. వార్డు కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ చొరవతో నూతన వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 14వ వార్డులో పర్యటించినప్పుడు క్వార్టర్స్‌లో నివసించే ప్రజలు, స్థానికులు వీధి దీపాలు లేక రాత్రిపూట తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కౌన్సిలర్‌కు విన్నవించారు. గెలిచిన వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన వెంటనే మొదటి మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలోనే వార్డులో 80 లైట్లు అవసరమని కౌన్సిలర్ శ్రీధర్ ప్రస్తావించారు. దీంతో ప్రస్తుతానికి 50 వీధి లైట్లు మంజూరయ్యాయి. గత రెండు రోజులుగా వార్డులో పాడైపోయిన లైట్లను రిపేర్ చేయించడంతో పాటు, మరమ్మతుకు వీలుకాని చోట్ల నూతన లైట్లను బిగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వార్డులోని వాటర్ ట్యాంక్ వద్ద కొత్తగా ఏర్పడిన కాలనీలో ఖాళీ స్థలాలు, చెట్లపొదలు ఎక్కువగా ఉన్నాయి. వేసవి కాలంలో సాయంత్రం వేళ బయట కూర్చునే సమయంలో చీకటి కారణంగా పాములు, తేళ్లు వస్తున్నాయని, ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు లైట్లు బిగించడంతో ఆ సమస్య తీరిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ మాట్లాడుతూ, “ఎన్నికల్లో భాగంగా ప్రజలు అడిగిన ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకెళ్తాను. ఎల్లప్పుడూ ప్రజలకు జవాబుదారీగా ఉంటాను” అని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర బిచ్చమయ్య, సోమ వెంకటేష్, ఎల్గని లోకేష్ గౌడ్, ఎలుగని శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, మున్సిపాలిటీ విద్యుత్ వర్కర్లు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఏఐఎస్ఎస్ఐఎంసీ ట్రోఫీని కైవసం చేసుకున్న పాంథర్స్



హైదరాబాద్, 16, ఏప్రిల్ (నగర నిజం) : హైదరాబాద్‌లో జరిగిన ఏఐఎస్ఎస్ఐఎంసీ ప్రీమియర్ లీగ్ టి20--2026 అండర్ 16 టోర్నమెంట్‌లో హైదరాబాద్ పాంథర్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో ట్రోఫీని కైవసం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో 189 పరుగులు చేసిన పాంథర్స్ జట్టు, సంగారెడ్డి అక్షర క్రికెట్ అకాడమీపై విజయం సాధించింది.ఈ మ్యాచ్‌లో పాంథర్స్ కెప్టెన్ ఎస్.ఎం. హసన్ సయీద్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అతను 32 పరుగులు చేయడంతో పాటు 6 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసి జట్టును విజయానికి నడిపించాడు. దీంతో అతనికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డులు లభించాయి.జట్టులో ఇతర ఆటగాళ్లలో సాయి నాయక్ 23 పరుగులు, రవి నాయక్ 17 పరుగులు, చింటు 15 పరుగులు, ముస్తఫా 36 పరుగులు, ఫైజాన్ 39 పరుగులు, రహీన్ 16 పరుగులు, తమీమ్ 12 పరుగులు, అహ్సాన్ 9 పరుగులు చేశారు. స్పిన్నర్ సమద్ 4 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి ఒక వికెట్ సాధించాడు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైకోర్టు సీనియర్ న్యాయవాది వి. వంశీ కృష్ణ హాజరై విజేత జట్టుకు ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో అఖిల భారత చిన్న తరహా పరిశ్రమల మైనారిటీల కమిటీ అధ్యక్షుడు ఎస్. జెడ్. సయీద్, కోచ్ రియాజ్, అక్షర క్రికెట్ అకాడమీ కెప్టెన్ రోహిత్ కేశవ్ పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన ఇంటర్ విద్యార్థులకు ఘన సన్మానం

**పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: సీఐ నరసింహారాజు**







హైదరాబాద్ ఏప్రిల్ 16 (నగర నిజం ప్రతినిధి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పోలీస్ శాఖ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలానగర్ సీఐ నరసింహారాజు విద్యార్థులను అభినందించి, వారికి శాలువాలు కప్పి మొమెంటోలు, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.ఈ సందర్భంగా జి. లక్ష్మి నిత్యానంద్ గౌడ్, బి. ఎస్. సాత్విక్, ఒమేరా మెహ్రీన్, పూజిత, షైక్ సానియా సభహ్, ఎమ్. అక్షర వంటి ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించారు. వీరు వివిధ జూనియర్ కాలేజీలకు చెందినవారు కాగా, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు.సీఐ నరసింహారాజు మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. సమాజంలో ఆదర్శంగా నిలవాలంటే విద్యతో పాటు విలువలు కూడా ముఖ్యమని అన్నారు.ఎస్ఐ సరిత రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, వారి ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే కష్టపడి చదవడం తప్పనిసరి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఐ సక్రమ్, ఎస్ఐలు హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్యతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.



## ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరం ఉన్న చోట అండర్ డ్రైనేజ్ ఏర్పాటు చేస్తాం బాకారం గ్రామ సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్



మొయినాబాద్, ఏప్రిల్ 16 (నగర నిజం): మొయినాబాద్ మండలంలోని బాకారం జాగీర్ గ్రామంలో అండర్ డ్రైనేజ్ లు ప్రజల అవసరం నిమిత్తం వార్డులలో డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్న వార్డులను గుర్తించి అండర్ డ్రైనేజ్ పనులు చేపట్టడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్ తెలిపారు. గురువారం గ్రామాల్లో అండర్ డ్రైనేజ్ పనులను గ్రామ సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్ ఆదేశానుసారం ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి వార్డు సభ్యుల ఆధ్వర్యంలో లో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా గ్రామంలో ఉన్న సమస్యలన్నీటిని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు వెళ్తామని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, గ్రామస్తులు శ్రీకాంత్, నరసింహ, సురేందర్, నరేందర్, కషప్పా శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్లమెంట్ సభ్యుడు సూర్యతేజ సభ్యత్వాన్ని రద్దు చేయాలి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీసతీష్



మొయినాబాద్, ఏప్రిల్ 16 (నగర నిజం): బీజేపీ ఎంపీ సూర్యతేజ పార్లమెంట్ సభ్యత్వాన్ని ప్రభుత్వం ద్వారా రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీసతీష్ అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఎంపీ సూర్యతేజ ఎం మాట్లాడుతున్నారో తెలుసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనను ఇండియా, పాకిస్థాన్ విభజనతో పోల్చడం ఎంత వరకు సమంజసం అన్నారు. తెలంగాణ రాష్ట్రం, ప్రజల వట్ల బీజేపీ ఎంపీ సూర్యతేజకు ఉన్న చిత్తశుద్ధి ఏమేరకు ఉందో అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రాంతం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న వారు బీజేపీ ఎంపీలుగా స్పందించాలన్నారు. సూర్యతేజను పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏవిధంగా ఏర్పండిందో అప్పటి సమయంలో సుష్మస్వరాజ్ ఏవిధంగా మద్దతు ఇచ్చిందో సూర్యతేజకు వివరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రం కోసం 1200 మంది అమరులైయ్యారని గుర్తు చేశారు. రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ కాదా అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీపై గానీ, తెలంగాణపై గానీ అవాకులు చవాకులు చేస్తే ఇటు నాయకులు, ప్రజలు సహించేది లేదని హెచ్చరించారు.

# గజ్వేల్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నికలు

**మండల భావన నిర్మాణ అధ్యక్షులుగా గుంటుక రవి ఎన్నిక**





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ , 16,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలో నీ శ్రీ మహంకాళి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ఆవరణలో నిర్వహించిన గజ్వేల్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు కార్మికులు ఓటింగ్ ద్వారా ఉత్సాహంగా కొనసాగాయి. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు పలువురు పోటీ పడగా, బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించిన పోలింగ్‌లో గుంటుక రవి భారీ మెజారిటీతో అధ్యక్షుడిగా విజయం సాధించారు. అధ్యక్షుడుగా గుంటుక రవి, ఉపాధ్యక్షులుగా షీర్ల కనకయ్య యాదవ్, కప్ప చంద్రం, ప్రధాన కార్యదర్శి పేర్క రాము, కోశాధికారి భాగమొల్ల నర్సింలు, ప్రధాన సలహాదారులుగా మల్లేశం, క్యాసరం చంద్రం,లు గౌరవ అధ్యక్షులుగా గాలెంక నర్సింలు, రొడ్డ బాల్ దుర్గయ్య లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ తమ గెలుపుకు సహకరించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ సభ్యులందరి సంక్షేమమే తమ ప్రథమ ప్రాధాన్యత అని, కార్మికులకు రావాల్సిన ప్రభుత్వ పథకాలు, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. యజమానులతో మాట్లాడి పనికి తగ్గ న్యాయమైన కూలీ లభించేలా కృషి చూస్తామని పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు, యూనియన్ సభ్యులు, మద్దతుదారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సూరారం రాజు, శ్రీరామ్ రాజు, నర్సి మల్లేశం, గుడారి శ్రీను, తలారి నర్సింలు, కొనాపూర్ రమేష్, వెంకటయ్య తో పాటు గజ్వేల్ మండల తాపీ మరియు, సెంట్రింగ్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ గడప చేరాకనే ఓటీపీ చెప్పండి ప్రియాంక గ్యాస్ ఏజెన్సీ అధినేత వీటీ విజయ్ కుమార్

**సిలిండర్ డెలివరీ కాక ముందే ఓటీపీ, డీఏసీ నంబర్ వెల్లడించొద్దన్న విజయ్ కుమార్**

**సిలిండర్ గడప చేరక ముందే ఓటీపీ షేర్ చేస్తే మోసపోతారని కస్టమర్లను హెచ్చరించిన విజయ్ కుమార్**






రాజేంద్రనగర్, ఏప్రిల్ 16(నగరనిజం ప్రతినిధి):గ్యాస్ కష్టాల నేపథ్యంలో సిలిండర్ గడప చేరక ముందే ఎవరితోనూ ఓటీపీ, డీఏసీ నంబర్లను షేర్ చేయరాదని శంషాబాద్ ప్రియాంక గ్యాస్ ఏజెన్సీ అధినేత వీటీ విజయ్ కుమార్ కస్టమర్లను హెచ్చరించారు.గ్యాస్ సిలిండర్ గడప చేరకముందే ఓటీపీ, డీఏసీ నంబర్లను షేర్ చేస్తే మోసపోతారని ఆయన హెచ్చరించారు. ఇరాన్ తో ఇజ్రాయిల్, అమెరికా దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రజలను గ్యాస్ కష్టాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో పెద్ద ఎత్తున ఇబ్బందులు తలెత్తడంతో ఎక్కడికక్కడ హోటల్స్,రెస్టారెంట్ల వ్యాపారాలు నిలిచిపోయాయి. మరోవైపు డొమెస్టిక్ సిలిండర్ల కొరత కూడా వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. సందట్లో సడేమియా అన్నట్లుగా కొందరు గ్యాస్ డెలివరీ బాయ్స్ కస్టమర్ల నుండి సిలిండర్ డెలివరీ కాకముందే కస్టమర్లకు ఫోన్ చేసి ఓటీపీ, డీఏసీ నంబర్లు షేర్ చేయించుకుంటూ మోసాలకు తెరలేపుతున్నారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ ప్రియాంక గ్యాస్ ఏజెన్సీ అధినేత వీటీ విజయ్ కుమార్ గ్యాస్ మోసాలపై గురువారం నా స్పందించారు. కస్టమర్లు సిలిండర్ తమ గడపకు చేరాకనే డెలివరీ బాయ్స్ కు ఓటీపీ, డీఏసీ నంబర్లు షేర్ చేయాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ కాక(ఇంటి గడప చేరక) ముందే ఓటీపీ, డీఏసీ నంబర్లను షేర్ చేస్తే మోసపోతారని వీటీ విజయకుమార్ కస్టమర్లను హెచ్చరించారు. శంషాబాద్ పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కస్టమర్లంతా తాము చెప్పినట్లుగా గ్యాస్ సిలిండర్ తమ ఇంటి గడప చేరాకనే ఓటీపీ, డీఏసీ నంబర్లు డెలివరీ బాయ్స్ కు షేర్ చేయాలని , అప్పటివరకు ఎవరితో కూడా ఓటీపీ, డీఏసీ షేర్ చేయరాదని విజయ్ కుమార్ హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ ఇంటికి చేరక ముందే ఓటీపీ, డీఏసీ నంబర్లు షేర్ చేస్తే మోసపోతారని ఆయన హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ గడపకు చేరకముందే ఓటీపీ, డీఏసీ నంబర్లు షేర్ చేసి మోసాలకు గురైతే దానితో తమకు (ప్రియాంక గ్యాస్ ఏజెన్సీకి) ఎలాంటి సంబంధం లేదని వీటి విజయకుమార్ స్పష్టం చేశారు.

## ఈనెల 11 వ తారీకు తిమ్మాపూర్ గ్రామంలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసులో ముగ్గురి అరెస్ట్



జగదేవపూర్ మండలం, ఏప్రిల్, 16,(నగర నిజం): దుద్దెడ గ్రామానికి చెందిన నర్సింహులు, ప్రవీణ్ ,శేఖర్ లు 11 వ తారీకు నాడు కొండపోచమ్మకు వచ్చి అక్కడి నుండి తిరిగి వెళుతుండగా తిమ్మాపూర్ గ్రామంలో ఒంటరిగా ఉన్న రామవ్వ అనే మహిళ మెడలోంచి బంగారు గొలుసులను లాక్కెళ్ళారు. అట్టి విషయమై కేసు నమోదు చేసిన జగదేవపూర్ పోలీసులు దాదాపు 200 సీసీ కెమెరాలు పరిశీలించి ఈరోజు దుద్దడ గ్రామంలో నిందితులను పట్టుకోవడం జరిగింది. నిందితుల నుండి బంగారు గొలుసును నేరం చేయడానికి ఉపయోగించిన పల్సర్ బైక్ ను స్వాధీన పరుచుకున్నారు. ఇట్టి నిమిత్తం పట్టుకోవడంలో కృషిచేసిన జగదేవపూర్ పోలీస్ స్టేషన్కు చెందిన కాజా,సత్యనారాయణ గౌరారం పీఎస్ కు చెందిన పరుశరాములను గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు వారిని అభినందించారు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై తూప్రాన్ మండల సర్వసభ్య సమావేశం

**అభివృద్ధి ప్రాధాన్యతలు, స్థానిక సమస్యలపై చర్చ -- అధికారులకు జెడ్పి సీఈఓ ఎల్లయ్య సూచనలు**





(మెదక్ బ్యూరో నగర నిజం):తూప్రాన్, ఏప్రిల్ 16 :తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పి సీఈఓ ఎల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా చర్చలు జరిపారు. మండలంలోని అభివృద్ధి ప్రాధాన్యతలు, స్థానిక సమస్యలపై అధికారులు సమగ్రంగా వివరించారు.విభిన్న శాఖలకు చెందిన అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న మరియు చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. వెంకటాయపల్లి పరిధిలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించాలని గుండ్రెడ్డిపల్లి నాయకుడు దోమలపల్లి కృష్ణ కోరగా, దీనిపై తక్షణ చర్యలు తీసుకుంటామని సీఈఓ హామీ ఇచ్చారు.మండల విద్యా శాఖలో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని ఎంఈఓ తెలిపారు. యావాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సమస్యతో పాటు మురికి కాలువల నిర్మాణం అవసరమని సర్పంచ్ యంజాల స్వామి వివరించారు.గ్రామాల్లో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సీఈఓ ఎల్లయ్య సర్పంచులకు సూచించారు.ఈ సమావేశంలో ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో సతీష్, ఎంపీఓ, ఏపీఓలు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సెక్రటరీలు, సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## వేసవి ఎండలు ఉధృతంగా మండిపోతున్న ఈ కాలంలో, ప్రజల దాహాన్ని తీర్చాలనే నిస్వార్థ సేవాభావంతో కుత్బుల్లాపూర్ పరిధిలోని సుచిత్ర సర్కిల్ వద్ద జాలిగం రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ఘనంగా ప్రారంభమైంది.





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16, నగర నిజం ప్రతినిధి:ఎండల తీవ్రతతో అలసిపోయిన ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు తాగునీటి అవసరం అత్యవసరంగా మారిన ఈ సందర్భంలో, సమాజ సేవను లక్ష్యంగా చేసుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రజల కష్టాలను అర్థం చేసుకుంటూ, వాటిని తీరుస్తూ ముందుకు రావడం ద్వారా నిజమైన నాయకత్వం ఎలా ఉండాలో ఈ కార్యక్రమం ద్వారా ప్రతిఫలించింది.ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ శాసనసభ్యుడు కేపీ వివేక్, ట్రాఫిక్ సహాయ పోలీసు కమిషనర్ వెంకట్ రెడ్డి, అలాగే ఎస్ ఎల్ ఎన్ సమూహం అధినేత కిరణ్మయి హాజరై, తమ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజల కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఎస్ ఎల్ ఎన్ సమూహం కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎండలో అలసిపోయిన ప్రతి ఒక్కరికీ చల్లని నీటి గ్లాసు అందించడం ద్వారా మానవత్వాన్ని పంచే ప్రయత్నంగా ఈ చలివేంద్రం నిలుస్తోంది.సేవే పరమో ధర్మః అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న జాలిగం రాకేష్ చేసిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలందుకుంటోంది. ఎండల్లో ఒక చల్లని నీటి చుక్క అందించడం చిన్న విషయం కాదని, అది ఒక మనసు, ఒక బాధ్యత, ఒక నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.


## రావులపల్లి ది గ్లోబల్ స్కూల్‌లో..తైక్వాండో క్రీడాకారులకు ఫిట్నెస్ ,బెల్ట్ సర్టిఫికెట్ పరీక్షలు

**క్రీడాకారులకు బెల్టు, సర్టిఫికెట్స్ పంపిణీ చేసిన**

**ప్రిన్సిపల్ నర్సిములు, మాస్టర్ మనోహర్**









నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 16:వికారాబాద్ జిల్లా రావులపల్లి ది గ్లోబల్ స్కూల్ లోగురువారం స్కూల్ ఆవరణంలోతైక్వాండో క్రీడాకారులకు ఫిట్నెస్ ,బెల్ట్ సర్టిఫికెట్ పరీక్షలను మాస్టర్లు కుశాల్, ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారికి సర్టిఫికెట్స్, బెల్ట్ లు పంపిణీ చేశారు.ఈ పరీక్షలు ప్రిన్సిపల్ నర్సిములు ఆధ్వర్యంలో మాస్టర్ మనోహర్ జరిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నర్సిములు, మాస్టర్ మనోహర్ మాట్లాడుతూ..తైక్వాండో ద్వారా విద్యార్థి ఆత్మ విశ్వాసం, క్రమ శిక్షణ, శారీరక ఆరోగ్యం, సమన్వయం,ఆత్మరక్షణను పెంపోదించు కోవడం జరుగుతుందని అన్నారు. తైక్వాండో అనేది యుద్ధ కళలతో పాటు పోరాట క్రీడ అని అన్నారు.ప్రస్తుత పరిస్థితిలో విద్యార్థులకు విద్యతో పాటు ఆత్మ రక్షణ విద్య ( తైక్వాండో) అత్యంత ప్రధానమన్నారు. చిన్ననాటి నుంచి విద్యార్థులు తైక్వాండో నేర్చుకోవడం ద్వారా చురు కుగా ఉండడంతో పాటు విద్యలో మంచిగా రాణిస్తారని స్పష్టం చేశారు. స్కూల్ వైస్ ప్రిన్సిపల్ గోవింద్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో..అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలి

**మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేసిన పన్నెండు మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 16::వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 130లో 36గుంటల ప్రభుత్వ భూమి ఉందని, ఆ భూమిలో అమీర్ అబ్దుల్లా అనే వ్యక్తి 16గుంటల భూమిలో కమర్షియల్ షాపింగ్ కంప్లెక్స్ నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు.రాత్రి సమయంలో అక్రమంగా నిర్మాణ పనులు చేపడుతున్నారని అన్నారు. అదేవిదంగా సర్వే నెంబర్ 111లో ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు.ఈ సందర్బంగా అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పన్నెండు మందిబిఆర్ఎస్ కౌన్సిలర్లు కమిషనర్ కిగురువారం ఫిర్యాదు చేశారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , నీటి సరఫరాపై అధికారుల పర్యవేక్షణ

**మహిళ బిల్లుకు 100 శాతం మద్దతు**

**2011 లెక్కల ప్రకారం డీలిమిటేషన్‌కు వ్యతిరేకం**

**సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పష్టీకరణ**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 16:వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి అధ్యక్షతన గురువారం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ముఖ్య అతిదిగా హాజరైన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. దొంగ దారిన మళ్ళీ అధికారంలోకి రావడానికే డీలిమిటేషన్ చేస్తుందని.. 2011 లెక్కల ప్రకారం డీలిమిటేషన్ కు వ్యతిరేకం అన్నారు. మహిళ బిల్లుకు 100 శాతం మద్దతు ఇస్తామన్నారు. అశాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న డీలిమిటేషన్ ని వ్యతిరేకిస్తా మన్నారు.

డీలిమిటేషన్‌లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే పోరాటంచేస్తామన్నారు.తెలంగాణ దేశానికి (కేంద్రానికి) రూ.5 ఇస్తే, తిరిగి తెలంగాణకు రూ.2 మాత్రమే ఇస్తుందన్నారు.తాగునీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం కోసం కాగ్నా నుంచి నీటి సరఫరాకు, అన్ని వార్డుల్లో బోర్లు వేసి త్రాగునీరు అందించడానికి తాండూరు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని స్పష్టం చేశారు. కౌన్సిల్ లో అన్ని అంశాలపై చర్చించడం జరిగిందని చెప్పారు.మరో వైపు..అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , నీటి సరఫరాపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుగుతుందని వివరించారు.తాండూరు సమస్యలపై త్వరగా స్పందించి, నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాండూరు ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో..కాంగ్రెస్ పార్టీలో చేరిన నవల్ల సర్పంచ్, వార్డ్ సభ్యులు



నగర నిజం తాండూర్ ప్రతినిధి(బషీరాబాద్)ఏప్రిల్ 16:వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవల్ల గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, వార్డు సభ్యులు గురువారం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసిరావడం సంతోషకరమైన విషయమన్నారు. అందరూ ఐక్యమత్యంగా పార్టీలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.ఎమ్మెల్యేగా తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, ఏఎంసి చైర్మన్ మాధవ రెడ్డి, సీనియర్ నాయకులు అజయ్ ప్రసాద్, శంకరప్ప,వెంకట్రాంరెడ్డి, చందర్, యువ నాయకులు అనిల్ కుమార్, సతీష్, లాలప్ప, వెంకటప్ప, శాంతి, పలువురు సర్పంచ్ లు, నాయకులు, తదితరులు ఉన్నారు.

# "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక"పై వలిగొండలో సమీక్ష సమావేశం



**"ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక"పై మండల స్థాయి సమీక్ష**

**మార్చి 6 నుంచి 99 రోజులపాటు ప్రత్యేక అమలు**

**ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం**

**శాఖల వారీగా పురోగతి నివేదికలు సమర్పణ**

**సర్పంచుల ప్రశ్నలకు అధికారుల సమాధానాలు**



వలిగొండ ఏప్రిల్ 16( నగర నిజం ) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్చి 6 నుంచి 99 రోజులపాటు గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పురోగతిపై ప్రతి శాఖాధికారులు తమ నివేదికలను సమర్పించారు. గ్రామ సర్పంచులు లేవనెత్తిన సమస్యలకు సంబంధిత అధికారులు సమగ్ర సమాధానాలు ఇచ్చారు. అర్హులైన వారికి పథకాలు అందకపోతే వెంటనే గుర్తించి అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి జగన్నాథ్ రావు, ఎంపీడీఓ జి. జలందర్ రెడ్డి, ఎమ్మార్వో దశరథ్ నాయక్, ఎంఈఓ భాస్కర్, ఎంపీఓ వై. ప్రేమలత, వ్యవసాయ అధికారి అంజని దేవి, వైద్యులు డా. వేణు మాధవి, డా. జ్యోతి, డా. ఖాజా తదితర శాఖాధికారులు పాల్గొన్నారు. అలాగే సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.

# జూకల్‌లో ఘనంగా బీఆర్ఎస్ నేత రాళ్ల బండి ప్రసాద్ గౌడ్ జన్మదిన వేడుకలు

**రాళ్ల బండి ప్రసాద్ గౌడ్ ను ఆశీర్వదించిన సీనియర్ నేతలు ఏనుగు మదన్మోహన్ రెడ్డి, ఏనుగు మురళీధర్ రెడ్డి**

**సర్పంచ్ ఐలమ్మ కుమారుడు ప్రసాద్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నేతలు**

**కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు శివ ముదిరాజ్, రాజు గౌడ్, నరేందర్ గౌడ్**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 16(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని జూకల్ సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ కుమారుడు బీఆర్ఎస్ పార్టీ యువ నేత రాళ్ల బండి ప్రసాద్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారంనాడు రాళ్లపల్లి ప్రసాద్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ సీనియర్ నేతలు ఏనుగు మదన్ మోహన్ రెడ్డి, ఏనుగు మురళీధర్ రెడ్డి తో పాటు వివిధ పార్టీల నేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏనుగు మదన్ మోహన్ రెడ్డి, ఏనుగు మురళీధర్ రెడ్డి తో పాటు జూకల్ సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ ప్రసాద్ గౌడ్ ను ఆశీర్వదించారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ నేతలు బీవీజీ శివ ముదిరాజ్, రాజు గౌడ్, నరేందర్ గౌడ్, కొర్ర శ్రీనివాస్ నాయక్, కరుణాకర్ తదితర నేతలు సైతం రాళ్ల బండి ప్రసాద్ గౌడ్ కు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెద్దలు ఏనుగు మదన్మోహన్ రెడ్డి, ఏనుగు మురళీధర్ రెడ్డి తో పాటు వివిధ పార్టీల నేతలకు ప్రసాద్ గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు.

# అమెరికా ఒప్పందని తక్షణమే రద్దు చేయాలి

## రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

**అమెరికా ఒప్పందని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లంగర్ హౌస్ బాపు ఘాట్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే దీక్షలు**

**యూత్ కాంగ్రెస్ నేతలకు సంఘీభావం ప్రకటించిన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్**







రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (నగరనిజం ప్రతినిధి):ఇరాన్ తో ఇజ్రాయిల్, అమెరికా దేశాల యుద్ధం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో కేంద్రం చేసుకున్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ డిమాండ్ చేశారు. కేంద్రం డోనాల్డ్ ట్రంప్ తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ ఆందోళన కొనసాగిస్తుందని నరేందర్ ప్రకటించారు. ఇరాన్ తో ఇజ్రాయిల్ అమెరికా దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాజేంద్రనగర్ సమీపంలోని లంగర్ హౌస్ బాపు ఘాట్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారంనాడు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ రిలే దీక్షలో పాల్గొని యూత్ కాంగ్రెస్ నేతలకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జెల్లపల్లి నరేందర్..... యుద్ధం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు దాసోహం అయ్యారని విమర్శించారు. అమెరికాతో కుదుర్చుకున్న లోపాయికారి ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని నరేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్న నియంతృత్వ విధానాలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ప్రకటించారు. అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసేదాకా కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలు కొనసాగిస్తుందని నరేందర్ స్పష్టం చేశారు. అమెరికాతో కుదుర్చుకున్న లోపాయికారి ఒప్పందాన్ని తక్షణమే రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని నరేందర్ డిమాండ్ చేశారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మనోహరాబాద్‌లో సర్వసభ్య సమావేశం

**గ్రామ సమస్యలపై సర్పంచుల ఆవేదన -- ఆర్డీవోకు వినతిపత్రాలు**

**నీటి కొరత, డ్రైనేజీ, భూఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి**

**రామయ్యపల్లి చెరువులో మురికినీరు -- ఆరోగ్య సమస్యలపై ఆందోళన**



మెదక్ బ్యూరో :నగర నిజం : మనోహరాబాద్, :మెదక్ జిల్లా:ప్రజా పాలన దినోత్సవాల సందర్భంగా మనోహరాబాద్ మండల పరిధిలోని శుభం గార్డెన్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఆర్డీవో జై చంద్ర రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. లింగారెడ్డిపేట గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు పెంట గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో విద్య, విద్యుత్ సమస్యలను ప్రస్తావించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల నష్టం జరిగిన ఘటనలను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నీటి కొరత నివారణ, గ్రామపంచాయతీలకు రిజిస్ట్రేషన్ టాక్స్ సమానంగా అందేలా చూడాలని సూచించారు. పరికిబండ సర్పంచ్ మోతీబాయి లక్ష్మణ్ సింగ్ ఠాగూర్ గ్రామంలో డ్రైనేజీ, కాల్వ సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవోను కోరగా, కూచారం సర్పంచ్ రఘు కాలాకల్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రామయ్యపల్లి సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ, మనోహరాబాద్ గ్రామపంచాయతీ నుంచి వచ్చే మురికినీరు తమ గ్రామంలోని పెద్ద చెరువులో కలుస్తుండడంతో చెరువు కలుషితమవుతోందని, దీని వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ సుభాష్ గౌడ్, ఇన్‌చార్జ్ ఎంపిటిఓ కృష్ణమూర్తి, ఎంపీవో, వ్యవసాయ అధికారి స్రవంతి, ఇరిగేషన్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఎంఈఓ వెంకటస్వామి, మండల వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరాలి- కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**శంషాబాద్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల కార్యక్రమంలో పాల్గొన్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

**మండల సమాఖ్య సంఘూలకు 53 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్, డిప్యూటీ కలెక్టర్**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (నగరనిజం ప్రతినిధి):రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో ఎంపీడీవో మున్నీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సాయి సమావేశంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ తదితరు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ మండలం లోని 700 స్వయం సహాయక సంఘూలకు 53.93 కోట్ల మేర రుణాలను పంపిణీ చేశారు బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్. ఈ సందర్భంగా మాట్లాడిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్... స్వయం సహాయక సంఘూలకు ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలతో మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రకటించారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి దక్కాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పథకాలు అందరికీ దక్కుతాయని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్, శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్, ఎంపీడీవో మున్నీ, నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, పాలమాకుల్ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్, కాచారం సర్పంచ్ పొగాకు రామ్ గోపాల్, పెద్దతూప్ర తండా సర్పంచ్ ఇస్రా నాయక్, పెద్ద షాపూర్ తాండ సర్పంచ్ రవి నాయక్ తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు స్వయం సహాయక సంఘూల మహిళలు పాల్గొన్నారు.





# మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ మోదీ ప్రభుత్వ చారిత్రక నిర్ణయం: చాడ అనితారెడ్డి





ఎల్బీనగర్, ఏప్రిల్ 16 (నగర నిజం): దేశ రాజకీయాల్లో మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'నారీ శక్తి వందన్ చట్టం' చారిత్రక నిర్ణయమని బీజేపీ యువజన విభాగం (బీజేవైఎం) రాష్ట్ర కార్యదర్శి, నేషనల్ కోఆర్డినేటర్ చాడ అనితారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ జనాభాలో మహిళలు సగం ఉన్నప్పటికీ పార్లమెంట్‌లో వారి ప్రాతినిధ్యం కేవలం 14 శాతం మాత్రమే ఉండటం అన్యాయమని అన్నారు. ఈ బిల్లు ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఆ అసమానతను సరిచేస్తుందని తెలిపారు. ఇన్నాళ్లుగా కుటుంబాలు, వ్యాపారాలను సమర్థంగా నడిపించిన మహిళలకు ఇప్పుడు దేశ పాలనలో భాగస్వామ్యం అయ్యే అవకాశాన్ని ఈ చట్టం కల్పిస్తోందన్నారు. మహిళలు రాజకీయాల్లోకి రావడం వల్ల భద్రత, విద్య, ఆరోగ్యం వంటి ముఖ్య అంశాలపై మరింత దృష్టి పడుతుందని, పాలనలో సానుకూల మార్పులు కనిపిస్తాయని చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లును కార్యరూపంలోకి తీసుకువచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా వేలాది మంది మహిళా నాయకులు ఎదుగుతారని, భారతదేశం ప్రపంచస్థాయిలో ప్రగతిశీల ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.

# ఘనంగా సోడాల సుబ్బు పుట్టినరోజు వేడుకలు



కూకట్ పల్లి ఏప్రిల్ 16,(నగర నిజం ప్రతినిధి) :కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ రంగా విగ్రహం వద్ద సోడాల సుబ్బు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు అతిధులు మాట్లాడుతూ, నిరంతర శ్రమ జీవి, మంచి మనసున్న మనిషి, స్వయంకృషి తో ఎదిగి పలువురికి ఆదర్శంగా నిలిచిన సోడాల సుబ్బు నేటి యువతకు ఆదర్శం అన్నారు. వారికి తలపాగా పెట్టి, శాలువా కప్పి, పూలదండలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాపు సంఘం అధ్యక్షులు మోటేపల్లి భరత్ కుమార్, గంధం కర్ణాకర్ నాయుడు,పి ఆర్ నాయుడు, లడ్డు,సాయి, నాని, గోపాల్ భార్గవ్,సత్యబాబు,-బాబి, మురళీకృష్ణ,సునీల్, పండు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## జాఫర్ భౌతిక కాయానికి నివాళు ఆర్థిక సాయం అందచేసిన 22వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ఎర్వ అరుణ - ప్రజా నాయకుడు. మెకానిక్ శ్రీను



వనపర్తి జిల్లా:నగర నిజం ఏప్రిల్ 16 వనపర్తి పట్టణ పీర్లగుట్ట 7 వ వార్డులో వికలాంగుడు అయిన జాఫర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ గురువారం నాడు మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని వారి బంధువులు 22వ వార్డు కౌన్సిలర్ ఎర్వ అరుణ మెకానిక్ శ్రీను కి తెలుపగా మెకానిక్ శ్రీను జాఫర్ నివాసానికి వెళ్లి జాఫర్ భౌతిక గాయానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి , వారికి 5000/- రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది మరియు కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది వారితోపాటు శ్రీనన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు 50% సబ్‌కోటా డిమాండ్ మూడో రోజుకు చేరిన మట్ట జయంతి గౌడ్ దీక్ష





ఎల్బీనగర్, ఏప్రిల్ 16 (నగర నిజం): మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు చట్టసభల్లో 50 శాతం సబ్‌కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ మహిళా జేఏసీ నేత మట్ట జయంతి గౌడ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మూడో రోజుకు చేరుకుంది. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో కొనసాగుతున్న ఈ దీక్షకు పలువురు నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలుపుతున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ దీక్షా శిబిరాన్ని సందర్శించి మట్ట జయంతి గౌడ్‌కు మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీసీ మహిళల సమస్యలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మట్ట జయంతి గౌడ్ మాట్లాడుతూ, బీసీ మహిళలు సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గం కావడంతో వారికి ప్రత్యేక సబ్‌కోటా అత్యవసరమని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దీక్షకు మద్దతుగా టీజేఎస్ పార్టీ తరఫున రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ పుష్పా నీల గౌడ్ హాజరై సంఘీభావం తెలిపారు. ఆమె మాట్లాడుతూ, బీసీ మహిళల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షకు మద్దతు ప్రకటించారు.

## నేడు రోడ్డు బద్రతపై గోల్డెన్ అవర్స్ స్పందన శిక్షణతో ప్రాణరక్షణపై అవగాహన కార్యక్రమం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసుకుందాం

### వనపర్తి:డిఎస్పీ : వెంకటేశ్వరరావు



వనపర్తి, జిల్లా నగర నిజం ఏప్రిల్ 16 ఏప్రిల్ వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడేందుకు అత్యంత కీలకమైన "గోల్డెన్ అవర్స్ స్పందన శిక్షణ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం తేది:17-04-2026 నేడు శుక్రవారం కొత్తకోట పట్టణంలోని ఎ టి ఆర్ కన్వెన్షన్ హాల్ కర్నూల్ రోడ్ కొత్తకోట పోలీస్ స్టేషన్ సమీపంలో ఉదయం 10:00 గంటలకు నిర్వహించబతుందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐజీపీ లిడా, గజరావు భూపాల్, ఐపీఎస్., హాజరై. రోడ్డు ప్రమాద సమయంలో తక్షణ స్పందన ప్రాముఖ్యతపై నిపుణులచే అవగాహన కల్పించనున్నారు. గోల్డెన్ అవర్స్‌లో సరైన చర్యలు తీసుకుంటే ప్రాణాలను ఎలా కాపాడవచ్చో వివరించనున్నారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే మొదటి ఒక గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారు. ఈసమయంలో సరైన వైద్య సహాయం అందిస్తే బాధితుల ప్రాణాలను రక్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ శిక్షణ ద్వారా ప్రజలకు ప్రాథమిక చికిత్స, అత్యవసర స్పందన విధానాలు తెలియజేయబడతాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఆటో, లారీ, డీసీఎం డ్రైవర్లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువత, విద్యార్థులు పత్రిక మీడియా ప్రతినిధులు పాల్గొని శిక్షణను పొంది, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిఎస్పీ అన్నారు.

## కమలానగర్‌లో డ్రైనేజ్, సివరేజ్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాలు



ఎల్‌బీ నగర్, ఏప్రిల్ 16 (నగర నిజం): గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కమలానగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజ్, సివరేజ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత వారం కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే, అనంతరం తన క్యాంపు కార్యాలయంలో కాలనీవాసులు, అధికారులతో సమావేశం నిర్వహించి సమస్యలను సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా అక్కడ కొనసాగుతున్న బాక్స్ డ్రైన్స్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. బాక్స్ డ్రైన్స్‌లో సివరేజ్ నీరు కలవడం వల్ల సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో, సివరేజ్ నీరు కలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పనులు నిర్వహించే సమయంలో కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. వైభవ్ టిఫిన్ సెంటర్ నుంచి చైతన్యపూరి నాలా వరకు కొత్తగా బాక్స్ డ్రైన్స్ నిర్మాణానికి గతంలో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్న ఈ పనులను త్వరగా పూర్తి చేసి నిర్మాణాన్ని ప్రారంభించాలని సూచించారు. ఈ పనులు సకాలంలో పూర్తైతే కమలానగర్‌తో పాటు పరిసర కాలనీలకు వర్షపు నీటి సమస్యల నుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, అధికారులు విజయ్ కుమార్, మమత, కాలనీవాసులు నర్సింహా రావు, ఆనంద్, ప్రకాష్, గోపాల్, శ్రీనివాస్, ప్రభాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారి పవన్



ఎల్బీనగర్, ఏప్రిల్ 16 (నగర నిజం): ఫలక్‌నుమా కాళీ మాత ఆలయ పూజారి పవన్ గారు శ్రీ కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి, భక్తుల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ వాతావరణం భక్తి శ్రద్ధలతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్త మధు సాగర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా భారీ స్కూటీ ర్యాలీ





ఎల్బీనగర్, ఏప్రిల్ 16 (నగర నిజం): తెలంగాణ బీజేపీ యువమోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో మహిళల సాధికారతకు దోహదపడే 33 శాతం రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ కాలేజ్ నుంచి అసెంబ్లీ సమీపంలోని సర్దార్ పటేల్ విగ్రహం వరకు భారీ మహిళా స్కూటీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర మరింత బలోపేతం అవుతుందని, ఈ బిల్లు మహిళల భవిష్యత్తుకు కొత్త దిశను చూపుతుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారత కోసం కట్టుబడి పనిచేస్తోందని, యువత ముఖ్యంగా మహిళలు ముందుకు వచ్చి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ నారీశక్తి కోఆర్డినేటర్ చాడ అనిత రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు తదితరులు పాల్గొని మాట్లాడారు. సుమారు 500 మంది యువతులు పాల్గొన్న ఈ బైక్ ర్యాలీలో మహిళలు ప్రధానమంత్రి మోదీకి 33 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఉత్సాహంగా నినాదాలు చేశారు.

## బంజారా కాలనీలో సీసీ రోడ్ల పనుల పరిశీలన కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్‌నగర్, ఏప్రిల్ 16 (నగర నిజం): డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో కొనసాగుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బంజారా కాలనీ అభివృద్ధి తమ ప్రాధాన్యతల్లో ఒకటని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు అందుబాటులోకి వస్తే వారి జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత కాలనీలో మురికి, దుమ్ము సమస్యలు తగ్గి, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు కూడా నివారించబడతాయని పేర్కొన్నారు. పనులు నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి అయ్యేలా పర్యవేక్షణ కొనసాగిస్తామని, డివిజన్‌లోని ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాలు నాయక్, పాంతు నాయక్ తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు.





వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 16 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)గురువారం నాడు జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి తన చాంబర్లో రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి వరి పంటలు కోతలదశకు చేరుకున్నాయని, రైతులు పంట కోసిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించే విధంగా వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సీజన్లో దాదాపు 3.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రానున్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. కాబట్టి వెంటనే ముందుగా కోతకు వచ్చే మండలాల్లో వెంటనే ఐకెపి, పిఎసిఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో బరువు కొలిచే యంత్రాలు, తేమయంత్రాలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా వరి ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులకి కేంద్రాల్లో తాగునీరు, నీడ సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కేంద్రాల నిర్వహకులకు ఇంకా ఎవరికైనా శిక్షణ ఇవ్వకుంటే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు వేగంగా చేసే విధంగా నిర్వాహకులకు సూచనలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఏమైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఇక ధాన్యాన్ని నిలువ చేయడానికి గోదాములను సిద్ధం చేయాలని మార్కెటింగ్ అధికారికి సూచించారు. మిల్లర్లకు సంబంధించి వరి ధాన్యం కేటాయింపులు కచ్చితంగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించిన వారికి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి సి ఓ రాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఫాగ్గింగ్ కార్యక్రమం 10వ రోజు కొనసాగింపు







ఎల్‌బీ నగర్, ఏప్రిల్ 16 (నగర నిజం): చైతన్యపురి డివిజన్‌లో దోమల నివారణ కోసం చేపట్టిన ఫాగ్గింగ్ కార్యక్రమం 10వ రోజుకు చేరుకుంది. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సూచనల మేరకు బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి తన స్వంత నిధులతో గణేష్‌పురి, న్యూ ఎంసిహెచ్, ఇందిరానగర్ కాలనీలలో ఫాగ్గింగ్ నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల పెరుగుదలను నియంత్రించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధు గౌడ్, పులి కిరణ్, శ్రీధర్, చింటు, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో 45 లక్షల విదేశీ కరెన్సీ పట్టివేత

**హైదరాబాద్ నుండి హాంకాంగ్ వెళ్తున్న ప్రయాణికుడి వద్ద కరెన్సీని స్వాధీనం చేసుకున్న సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది**

**నిందితుడిని కస్టమ్స్ అధికారులకు అప్పగింత**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కస్టమ్స్ అధికారులు**






రాజేంద్రనగర్, ఏప్రిల్ 16(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా విదేశీ కరెన్సీ పట్టుబడడం కలకలం రేపింది. హైదరాబాద్ నుండి హాంకాంగ్ వెళ్తున్న ఓ ప్రయాణికుడి నుండి 45 లక్షలకు పైగా విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది. అధికారుల కథనం ప్రకారం... బుధవారం రాత్రి హైదరాబాద్ నుండి హాంకాంగ్ వెళ్తున్న ఓ ప్రయాణికుడి లగేజీ బ్యాగును సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది స్కానింగ్ చేశారు. అయితే లగేజీ బ్యాగులో 45.28 లక్షల విదేశీ కరెన్సీ ని గుర్తించిన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది.... నిందితుడిని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న కస్టమ్స్ అధికారులు.... అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నగదు పట్టివేతకు సంబంధించి సంబంధిత ఐటి శాఖ అధికారులకు సమాచారం అందించారు.

NN TV
TELANGANA
నగర నిజం